# ఫుల్‌స్టాప్

### నవులూరి వెంకటేశ్వరరావు

'దేవుడా రక్షించు'

ముక్తకంఠాలతో ఆర్తవాదాలు చేశాయి అందరి మనసులు.

దేవుడు-దేవుడు కాదు మనిషి.

విగ్రహంలాంటివాడే. నిలువెత్తు విగ్రహం. ప్యాంటు మాత్రంవున్న నల్లరాతి విగ్రహం.

మనిషిలో మిన్నొచ్చి మీదపడుతున్నా చెక్కుచెదరని ధీమా. దేన్నీ, వేటినీ ఎవరినీ లెక్కచెయ్యనితనం. దున్నలాంటి తన ఆకారంలానే ఆ అకారాన్ని దేనితో పోల్చామో దాని సుగుణాల రాశి.



తుపుక్కుమని వూసి మనసులో లం–వీళ్ళె అని తిట్టుకుంటూ పది నిమిషాల క్రితమేకదా బండి త్రిప్పుకొచ్చా. రెషొద్దా. మనిషిని కాదా రాతి బొమ్మనా! అని తిట్టుకుంటూ బీడీ తాగుతున్నాడు.

లెట్ ది బస్ గో టు హెల్ అన్నాడు శ్రీహరిరావు.

ఈ బస్సే ఒక నరకం. ఇదిమరో నరకానికి ఎక్కడికెళ్ళగలదు అన్నాడు మరో రావు.

ఏ టైంలో రైలుబండ్లు రావో చెప్పడానికి టయింటేబుల్స్ వున్నంత రా నిజం.

పైడిమాంబ గుడిదగ్గర బస్సుస్టాపు. కాని స్టాపుదగ్గర బస్సులు ఆగవన్నంత డిటో.

ఈ బస్సేకాదు- ఈ బాపతు బస్సేదీ నరకానికి వేరే పోవలసిన అవసరంలేదు. దిస్ ఈజ్ ఎ మొబైల్ హెల్.

కాకపోతే ఈ నరకం సింహాచలం వెళ్ళొచ్చు లేదా దీని సోదర నరకం పెదవాల్తేరు పోవచ్చు లేదా గాజువాక లేదా బి హెచ్ పి వి, ఆర్ సీతమ్మధార యా పినగాడి కింబ కైలాసపురం.

విన్నా వుంది. ఈ ఫ్లీట్ ఆఫ్ హెల్స్

---

మనిషిలో లోపాలుంటాయి. అయితే అవి కామాలు, 'లీడ్స్' లాగా వుండి, బండి నడిపించాలి తప్ప. ఫుల్‌స్టాప్ లాగా వుంటే యేమవుతుంది?

---

నేడూవుంది. రేపు వుండక తప్పదు. కాకపోతే ఆనాడు ఒకడు నడిపేవాడు. ఈనాడు మనమే నడుపుకుంటున్నాం.

మార్పు లేనిదల్లా నడక లేక పరుగులోని జనంలో, వాళ్ళనుభవిస్తున్న ప్రాయశ్చిత్తంలో.

తన చుట్టూవున్న అలగా జనం మీద ఆమెకు క్వాలిటీ రెస్టోరెంట్‌లోని ఖరీదైన ఐస్క్రీమంత డియర్ అభిప్రాయముంది: వాళ్ళకు చదువు వచ్చి వుండదు. ఆంగ్ల భాష నభ్యసించియుండరు మరియు అగ్నానులు.

భగవంతుడా ఈ బస్సు ఎక్కకుండా వుండివుంటే బాగుండేది అని అనుకుంటుండగా-

దేవుడు చక్రాన్ని ధరించాడు.

అప్పుడు కళ్ళబడింది మరో రావుకు పర్సు. నిలబడిన తనకు ఎడం చేతిపైపు కూర్చునివున్న తన మిత్రుడు శ్రీహరిరావు సీటుక్రింద.

తీస్తే మిగతావాళ్ళు చూస్తారు. ఎవరిదో ఎంక్వైరీ ఆ తర్వాత వాళ్ళ ధారాదత్తం.

ఏ పేదవాడిదో. త్రిశంకుడిదో. తెగ

బలిసినవాడిదో. ది బెనెఫిట్ ఆఫ్ డౌట్ తనే పొందితేసరి. అది తెగబలిసినవాడిదే నని.

సరిగ్గా సాయంకాలం అయిదు నిముషా లకు ఆఫీసు వదిలిపెడతారనగా ఆఫీసరు కాంతం కౌంట్ ప్రాయబోయి 'ఓ'ఒదిలేసి నపుడు తనని నానా దుర్భాషలాడినపుడు రాజుకుని మండుతూనే వున్న మంట చప్పున ఆరిపోయింది ఆత్రుత పట్టించిన స్వేదపు తడికి.

వేసవిలో తలుపులు బిగించి పట్టపగలు మిట్టమధ్యాహ్నం ఉన్నికోటు. పంట్లాం వేసుకుని ఖనిచేసినట్లు చమట కంపు.కంపు.

ఏటా ఆ పర్స్ తీయటం ఎవరూ చూడ కుండా! కాలమే నిర్ణయించగలదు.

"స్త్రీలు దేవునిస్మరింపుము చేతులు బైట పెట్టరాదు చిల్లర లేదు."

పూర్ణా మార్కెట్టుదాటింది. జనం ఎక్కు తున్నారు. దిగుతున్నారు. టికెట్ తీసుకుని ప్రయాణం చేసేవాళ్ళు. లేకుండానే చేసే వాళ్ళు.

నాలుగ్గజాల దూరం వెళ్ళడానికి అర గంట కావాలి.

బస్ మెయిన్ రోడ్డు మీద తొలిసారిగా నడుపుతున్నపుడు దేవుడికిపదేళ్ళనాటి తన పదారేళ్ళ పెళ్ళాంతో గడిపిన తొలిరేయి గుర్తుకొచ్చింది.

చచ్చేంత ఇరుకుగా అనిపించిన మెయిన్‌రోడ్డు వందగజాలు వదులయి పోయినట్లనిపించసాగింది— అనుభవం ఎక్కువయ్యేకొలది.

ఒన్‌వే ట్రాఫిక్‌హక్కులకే పరిమితం. అట్నుంచి ఏమీ రారాదు—ప్రొహిబిటెడ్.

అసలూ ఆంగ్ల పదములు దొరలకుండా తెలుగు వ్రాయ వీలపడా.

కుంకుడు కాయకు బదులు నీ నెత్తిమీద నా భాష రుద్దుకో! పేలు. చుండ్రు సమసి పోతాయి.

దేశభాష అన్నిటా వినబడే ఆకలి ఆర్త నాదం యెవరికి అర్థంకాదు. సమస్యల తోరణంలో అది ఆఖరి పూస.

బస్ వదిలే కంపు మరుగుతున్న రక్తపు వాసన. మురుగుతున్న నరమాంసపు సుగంధం యొక్కటిదీ బంధనం.

ఇరాన్‌దా. కంపూచియాదా. వియత్నాందా, పాకిస్తాన్, అఫ్గనిసాన్, టర్కీ. ఆఫ్రికా.

పర్స్ తీయమని శ్రీహరిరావుకుపూదితే అపుడు వాడికీ దానిమీద క్లైమ్ వుంటుంది. ఎందుకివ్వాలి? స్నేహితుడవ్వచ్చు. అది వేరే విషయం. స్నేహం మేరేజ్‌డే కన్‌వీనియన్స్.

బస్సు ముందువైపు తుక్కులలా ఒకరి మీద ఒకరు ఎక్కి నిలుచున్న జనం కొద్దిగా వెనక్కి చొరవచ్చిగా ఖాళీగానే వుండే.

చావవు. చావరు. మగకుక్కలు ఆడ కుక్కలని వావివరస చూడాలి. చెయ్యో కాలో తాకించి పరమానందభరితం కావాలి. వాళ్ళక్క చెల్లెళ్ళు తల్లి పెళ్ళాలతో ఎక్కి నపుడు ఎవడూ వాళ్ళని తాకరాదు. వాళ్ళ ఆడవాళ్ళు పతివ్రతలు.పవిత్రులు.

ఎవరి పాప నొట్లోనో పాలపీక.

నిరోధ్‌లు సరిగా పనిచెయ్యడం లేదు. పిల్లలు ఎలక్ట్రానికల్లీ టెస్టెడ్ కాదా? లాటాఫ్ అన్‌వాంటెడ్ చిల్డ్రిన్ ఇన్‌ది ఇంటర్‌నేషనల్ ఇయర్ ఆఫ్ ది ఛైల్డ్.

కాలు నెమ్మదిగా సీటు క్రిందికి చేర్చాడు కానీ. పర్సు తీయడం సమస్య. అదీ బూటు కాల్తో ఎవరికీ తెలీకుండా.

తనవైపు పృష్ఠ (నాట్ ది అదర్) భాగాలు తిప్పివున్న స్త్రీల సౌందర్యాస్వాద నలో మునిగిపోయాడు శ్రీహరిరావు.

ఎంతకూ బండికదల్దేమి?కుంటి నడకలా సాగుతుందేమి? అసలు డ్రైవరు. కండక్టరుకు ఒకళ్ళమీద ఒకళ్ళు విసుక్కోడానికే సరిపోవడంలేదు.

ట్రాక్టరు టైరు. ఎద్దుబండి చక్రం. రిక్షా టైరు. బస్సు టైర్లు పూన్చబడ్డ రథం.

ఉమ్మదంకంపు. నలిగినమల్లెలు. పౌడర్ల ఘదపుగంధం. చెమటవాసన అవన్నీ యింపుగా వున్నట్టున్నాయి న్యూస్‌పేపరు చదువుతున్నాయనకు.

ప్రతి రాజకీయ వేశ్యా బుద్ధుడే. ఓవర్ నైట్ జ్ఞానోదయం కలుగుతుంది. ఉన్న పార్టీ రొచ్చుకంపు కొడుతోంది. ప్రజా స్వామ్య పద్ధతులలో నడవటంలేదని.

సింహాచలందాకా మరో రావు వెళ్ళాలి కాబట్టి ఏం ఫర్వాలేదు. వీలుచూసుకుని పర్స్ తీయవచ్చు. తొందరేంలేదు. కార్యం సానుకూలపడాలి. ఫలితం దక్కాలి.

కొబ్బరితోట దగ్గర కొచ్చింది బస్. కొబ్బరితోటలో చెట్లు లేవు. చెమట నమ్ముకుని లేదా చెమటన్నమ్ముకుని శరీరాన్నమ్ముకుని జీవించేవి. జీవించేవాళ్ళు వున్నాయి. వున్నారు. కావున శ్రమ్మకల కొలది స్వేదం. బండ్లకొద్దీ మాంసం పుష్కలంగా దొరుకుతాయి. స్వారీలకు గుర్రాలు దొరుకుతాయి.

చావుల మదూందగ్గర బస్సు ఆగలేదు. గేటు దగ్గర జాంప్యాక్ అయినవాళ్ళు ఆడ వాళ్ళమీద పడుతూ నిలుచున్నవిసర్దుకుంటే మరో పాతికమందికి చోటుంది. ఆ విషయం అందరికీ తెలుసు. చావుల మదూం దగ్గర గంటలకొద్ది బస్ గురించి కాచిన వాళ్ళకీ తెలుసు. బస్సెక్కంగానే వాళ్ళూ అంతే. ఇది ఒక వలయం.

# ఒక సానెట్

మళ్ళీ ఒకసారి నేను పెరిగి ఆకాశమంతటా కప్పి
కోట్లాది చుక్కల కండ్లతో కొలుస్తాను నేలమీది బాధలు

పడబోతున్న పిడుగు మార్గాలను మేడలవైపుకు తిప్పి
బిగ్గరగా గొంతెత్తి పాడుతాను గుడిసె బ్రతుకుల బాధలు

మనిషి పారేసుకున్న తాళంచెవి మనసులో ఎక్కడున్నా దొరికితే
ఎగిరి గంతేసి నేలమీదికి దూకి యింటి తలుపు తీస్తాను
పెట్టెలేక మూటగట్టిన బట్టల్ని ఎలుకలు వచ్చి కొరికితే
'మ్యావ్ మ్యావ్' మని కేకేసి వాటిని బొరియల్లోకి తోసేస్తాను

సముద్రంలో మీదికొస్తున్న అలను తల వంచి మోసం చేసి
గండం తప్పించుకుని లేచిన ఓడలా తేలాడతాను
మృత్యువు చెవులు మెలేసి దాని పలాయనం కండ్లార చూసి
జీవితం కొంగు పట్టుకుని చిరంజీవినై వేలాడతాను

అజరామరుణ్ణి నేను, జన సముద్ర ఘోషలు వింటాను
ఆకాశంలో భూమిలో ప్రతి జీవి చైతన్యంలో ఆవరించి ఉంటాను.

-కుందుర్తి




నాణ్యతకు మరోపేరు 'దివ్య'

అందరినీ అలరించే
"జ్యోతిచిత్ర"
చదివి ఆనందించండి!

సూపర్ మోడల్ 50 గుళ్ళ ఆటోమేటిక్ పిస్టల్ 200 గుళ్ళు మరియు లెదర్ కేసు ఉచితం. లైసెన్సు అవసరంలేదు.



మీ ప్రయాణంలో ఉపయోగపడుతుంది. దొంగలు మరియు క్రూరమృగముల బారినుండి మిమ్ము రక్షించుకోండి. మిరుమిట్లు గొలిపే మంట మరియు పెద్ద ధ్వని వస్తుంది. దృఢమైన మెటల్‌తో ఆధునిక టెక్నిక్‌తో తయారు చేయబడింది. ధర రు. 64/50. ప్రతి వంద అదనపు గుళ్ళకు రు. 3/- పోస్టేజి రు. 7/- అదనం. అడ్వాన్సుగా రు. 7/- (పోస్టేజి) పంపండి.

**HARISON GUN HOUSE**
Shri Ram Marg, Mauz Pur,
Delhi-110 053.

కాలం పరుగెడుతోంది. బస్‌కాదు. వెళ్ళిన దూరంతక్కువ వెళ్ళాల్సింది అంతులేనిది.

ఒక ఎత్తు వేశాడు మరో రావు. చేతి రుమాలుతో మొహంతుడుచుకుని క్రిందకు జారవిడిచాడు. అది తీయడానికి వంగాడు. లేచేసరికి చేతిరుమాలు, పర్సు రెండూ తన జేబులోకి వెళ్ళిపొయ్యాయి.

ఎవరన్నా పర్సు కొట్టేశారని గోల పెడితే జేబులు తనిఖీ చేస్తే, తను దొరికి పోతాడేమో! అయినా తన జేబు తనిఖీ చేయడానికెవడన్నావస్తే కళ్ళజోడు, ఎడం వేలికున్న రాళ్ళ వుంగరం, జాలారిపేటలో కొన్న ఎలక్ట్రానిక్ డిజిటల్ వాచ్ తెచ్చిన పెద్దరికం ఆ పేయదు వాడినీ.

గోపాలపట్నం అప్పయ్యమ్మ ముప్పై పైసలిచ్చింది. దొరికిపోయింది దొంగ మరో యిరవై పైసలిమ్మన్నాడు, యిచ్చింది. జేబులో వేసుకుని కేవలం మరో పదిహేను పైసలకు టికెట్ కోసిచ్చాడు దొంగ.

•కంచరపాలెం మెట్టుమీదముచ్చాలమ్మ తల్లి జాతర. బేగి పార్రాయె దొంగ నంజ కాన. ఆ యమ్మన్నమ్ముకోయె అబయ అస్తమిస్తంది. నీ దరిద్రాన్నిపారదోలద్ది. నమ్ముకున్న పదేళ్ళనించి కాయనేద' ఆ తల్లి ఎవరో యాభై ఏళ్ళ చిరుగు పాతల బరువు బ్రతుకుల దరిద్రదేవత గొంతు.

కుడివైపు సీటులో సాహెబుగారు, పంతులుగారు. సాహెబుగారిది గుండు, పంతులుగారిదిపిలక. సాహెబుగారికి గడ్డం వుంది, పంతులుగారికి నున్నగా వుంది. ఇద్దర్నీ కలిపి ముడెయ్యాలంటే సాహెబుగారు తలన్నా పెంచాలి, పంతులుగారు గడ్డమయినా పెంపుదల చేసుకోవాలి. అంతవరకు ఫూల్ ఆఫ్ బ్లడ్‌లో రాముడు, రహీముడు స్నానం చేస్తూనే వుంటారు. అంతవరకు ముమీద తంతే మూ పళ్ళు రాలుతూనే వుంటాయి.

మతం మార్పియాకాదు. మందుగుండు!

పెందుర్తి సింహాచలానికి మార్గం చీలుతుందనగా వందగజాల దూరంలో.

ఏమాయెను ఏమాయెను ఆగిపోయెన్ బస్.

బస్.

చెమటతుడుచుకుని బ్యాటరీ వీక్ అయిందని దేవుడు స్టీరింగ్ వదిలేసి క్రిందకు దిగాడు మూత్ర విసర్జనకు.

ఆ పని అయిన తర్వాత స్టీరింగ్ ముందు కూర్చుని తొయ్యండని అందర్నీ వుద్దేశించి అన్నాడు.

రోడ్డు చాలాఅప్. పైకి తోసుకుపోవడమంటే పెద్ద యజ్ఞం చేయడమే. హవిస్సు కావాలంటే తప్పదు మరి.

పల్లకీ మోసేవాళ్ళు కావాలి.

సీట్లో కూర్చున్న వాళ్ళు అంటుకుపోయారు. నిలబడ్డవాళ్ళలో సగంమంది ఆడ, మరికొంతమంది పిల్లలు, మిగతావాళ్ళ పురుషులు, అటు ఇటు కానివాళ్ళు.

సీట్లలో కూర్చున్న వాళ్ళలో ఎవరూ లేవకపోవడం చూసి నిలబడ్డవాళ్ళలో కొంతమందికి ఒళ్ళు మండి దేవుడి మాటలు వినబడనట్లు వుండిపోయారు.

మిగిలిన నలుగురయిదుగురు దిగారు. వాళ్ళకు మించిన పని. దిగిన వాళ్ళలో శ్రీహరిరావు, మరోరావుకూడా వున్నారు.

మరోరావుకు ఆనందంగా వుంది. అవధులు లేనంత. ఎవరికన్నా చెప్పకపోతే పొట్ట పగిలేట్లుంది.

•శ్రీహరీ పర్సుదొరికిందినాకు. చూడు•. చాటుగా తీసుకెళ్ళి చూపించాడు. ఎంతుంది డబ్బు - వందరూపాయల చిల్లర.

షాక్ తిన్నట్లు శ్రీహరిరావు జేబులు తడుముకున్నాడు "చంపేశావుగురూ నాదీ అది. జారిపడిపోయినట్లే నాకు తెలీదు."

ఏడుపు ముఖం వేసుకుని అతనిచేతిలో వుంచాడు. చాలా బాధగావుంది తనది అనుకున్నది యిచ్చెయ్యాల్సి వచ్చినందుకు.

తనది కాకపోతే మాత్రం కష్టపడి సంపాయించుకున్నది కాదూ.

పోగొట్టుకున్న అసలు వాడి విషయమే వద్దు.

శ్రీహరిరావుకు ఆనందంగా వుంది. అవధులు లేనంత. ఎవరికన్నా చెప్పకపోతే పొట్ట పగిలేట్టుంది.

కాని మరో రావు చేసిన బుద్ధిపొరపాటు తను చెయ్యడుగాక చెయ్యడు.

ఈజీమనీ తన రాతలో వుంది. తన తల్లిదండ్రులని అభినందించాలి. మరో సారి శ్రీని తన ముందు వుంచినందుకు. తేలిక డబ్బెయెంత ఆనందాన్ని కల్గిస్తుంది - అందునా మరొకరిది.

డబ్బు డబ్బు గురించే. వేరే ఆనందాన్ని కొనుక్కోడానికి డబ్బు ఖర్చు పెట్టక్కర లేదు.

ఎక్కడవేసిన బస్ అక్కడే. యెవరికి పట్టింది తోయడానికి. స్వంత లాభంలేనిదే ఏ గొంగళి జోలికి మాత్రం ఎందుకు పోవాలి.

అందరి సొత్తు ఎవరిసొత్తూ కాదు. ఎవరి సొత్తు అందరిదీ కాదు.

తోసేంతవరకు కదలదు బస్. (అక్షరాలా ఇది ఫుల్‌స్టాప్.)

★